teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 122 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 15 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## గ్రూప్-2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు

అందజేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నియామక పత్రాలు స్వీకరించనున్న 782 మంది అభ్యర్థులు



05

## కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇంజినీర్లకు బిగ్ షాక్

**విజిలెన్స్ వింగ్ నిషేధిత జాబితాలో వారి ఆస్తులు**

**ముగ్గురి ఆస్తుల విలువ మార్కెట్‌లో రూ.400 కోట్లు**



హైదరాబాద్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం లిఫ్ట్ ఇగిరేషన్ నిర్మాణంలో భాగస్వాములైన ప్రభుత్వ ఇంజినీర్లకు మరో బిగ్ షాక్ తగిలింది. ఇటీవలే ఏసీబీ తనిఖీల్లో పట్టుబడిన మాజీ ఈఎన్సీ హరిరాం, ఈఈ నూనె శ్రీధర్, మాజీ ఈఎన్సీ మురళీధర్ ఆస్తులను విజిలెన్స్ వింగ్ నిషేధిత జాబితాలో చేర్చారు. ఈ ముగ్గురి ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.400 కోట్ల పైచిలుకే ఉటుందని

మిగతా 2 లో


## హైకోర్టు స్టేపై సుప్రీంకోర్టులో పిటిషన్



02

**బీసీలకు 42% రిజర్వేషన్ల స్టేపై తెలంగాణ సర్కార్ సవాల్**

40 పేజీలతో పిటిషన్ వేశాం : కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్




# ఇంకా బరిలో దిగని పెద్ద పార్టీలు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ...

**రెండు రోజుల్లో 21 మంది నామినేషన్లు దాఖలు**

**నిన్న 10 మంది, నేడు 11 మంది నామినేషన్ల దాఖలు**

**ఇంకా నామినేషన్లు వేయని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు**



తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం రెండో రోజు మరో 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు నామినేషన్లు వేసిన వారి సంఖ్య 21కి చేరినట్లు రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం వెల్లడించారు. రెండో రోజు నామినేషన్లు వేసిన వారిలో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారని ఆయన తెలిపారు.

## ఉద్యోగులంతా రైజింగ్ సర్వే-2047లో పాల్గొనాలి

ఉద్యోగులకు సీఎస్ కీలక ఆదేశాలు జారీ

.. వివరాలు 2లో



## ఊహించని మలుపు తిరిగిన హర్యానా ఐపీఎస్ ఆత్మహత్య

అవినీతి మూలాలు చాలా లోతుగా ఉన్నాయ్

ఫిర్యాదుకు భయపడి ఆత్మహత్య చేసుకున్నాడు

ఆరోపనలు వ్యక్తం చేసిన సందీప్ కుమార్

.. వివరాలు 2లో




## నీటిపారుదలశాఖలో భారీగా ఇంజినీర్ల బదిలీలు

రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ


.. వివరాలు 5లో



## సిట్ అధికారులకు ప్రభాకర్ రావు సమాచారం ఇవ్వాల్సిందే

ఆదేశించిన దేశ అత్యున్నత న్యాయస్థానం

.. వివరాలు 5లో




02

## బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఏపీ దూకుడు

**ఇటీవలే ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ విడుదల**

తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఆగ్రహం వ్యక్తం

టెండర్‌ను రద్దు చేయాలని సీడబ్ల్యూసీకి లేఖ




05

## నేడు తెలంగాణ మంత్రి వర్గ సమావేశం

ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ

మంత్రులు సమావేశానికి హాజరు కావాలని ఆదేశాలు

## ఏ పని చేసినా వివాదం చేయాలనుకుంటున్నారు

మంత్రి కొండా సురేఖ మరోసారి సంచలన వ్యాఖ్యలు

టెండర్ల విషయంలో తనకు భిన్నాభిప్రాయాలు లేవని స్పష్టం



02

## కెసిఆర్ ఫోటో లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా కవిత యాత్ర

- అక్టోబర్ చివరివారంలో యాత్ర ప్రారంభం.. ఫిక్స్
- అన్ని జిల్లాల మీదుగా యాత్ర కొనసాగేలా ప్రణాళిక



05



## గురుకులాకు నిధులు విడుదల మాటలు నీటి మూటలేనా?

- ప్రశ్నించిన మాజీ మంత్రి హరీశ్‌రావు
- గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు

హైదరాబాద్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి మాటలు నీటి మూటలేనా? మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రేవంత్ రెడ్డి

మిగతా 2 లో

## తెలంగాణలో ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలపై తనిఖీలు

- ఈ స్థాయిలో తనిఖీలు.. ఇదే మొదటిసారి
- కాలేజీల పరిస్థితి చూసి విస్తుపోయిన అధికారులు



# బరిలో దిగని పెద్ద పార్టీలు



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం రెండో రోజు మరో 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు నామినేషన్లు వేసిన వారి సంఖ్య 21కి చేరినట్లు రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం వెల్లడించారు. రెండో రోజు నామినేషన్లు వేసిన వారిలో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారని ఆయన తెలిపారు.

మంగళవారం పత్రాలు సమర్పించిన వారిలో పాట పార్టీ తరపున ఎం. వెంకట్ రెడ్డి, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి మహమ్మద్ మన్సూర్ అలీ, శరంజీవి పార్టీకి చెందిన జాజుల భాస్కర్, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ నుంచి ఎల్. చంద్రశేఖర్ వంటి వారు ఉన్నారు. సోమవారం నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవగా, ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థుల తరపున నామినేషన్లు దాఖలు చేయకపోవడం గమనార్హం.

సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) జూన్‌లో మరణించడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్‌ను బరిలోకి దించింది. బీజేపీ తన అభ్యర్థిని ఒకటి రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంది. 2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్, కాంగ్రెస్ అభ్యర్థి, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్‌పై 16,337 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆయన గుండెపోటుకు చికిత్స పొందుతూ మరణించారు. దాంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నినిక అనివార్యమైంది.

అక్టోబర్ 21 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉంది. 22న నామినేషన్ల పరిశీలన, 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, 14న ఓట్లను లెక్కించనున్నారు.

## ఓటర్లలో చైతన్యం పెంచేందుకు 'స్వీప్'


మరోవైపు, ఉప ఎన్నికలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నియోజకవర్గంలో 'స్వీప్' (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా యువ ఓటర్లను ప్రోత్సహించేందుకు ఎన్నికల ప్రక్రియ, కొత్త ఓటరు నమోదు, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా వివరాల సవరణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నియోజకవర్గం అంతటా ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హైకోర్టు స్టేపై సుప్రీంకోర్టులో పిటిషన్



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే ఆ స్టేను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను మంగళవారం కోర్టు రిజిస్ట్రార్ దగ్గర ప్రభుత్వ న్యాయవాదులు మెన్షన్ చేశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు బయట తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్ విచారణ గురువారం ఉండే అవకాశం ఉంది. 40 పేజీలతో పిటిషన్ వేశామని అన్నారు. బీసీల జీవితాలు బాగుపడాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలకు అడుగడుగునా బీజేపీ, బీఆర్ఎస్‌లు అడ్డుపడుతూ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. అయినా కూడా ఎక్కడా వెనక్కి తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉందని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

# ఉద్యోగులంతా రైజింగ్ సర్వే-2047లో పాల్గొనాలి





తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో ఎలా ఉండాలనుకుంటున్నారు అని 8 ప్రశ్నలతో కూడిన ఆన్ లైన్ సర్వే నిర్వహిస్తున్న ప్రభుత్వం ఇందులో ప్రజలను సైతం భాగస్వామ్యం చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉద్యోగులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులంతా తెలంగాణ రైజింగ్ సర్వే-2047లో పాల్గొనాలని సీఎస్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 25 వరకు జరిగే ఆన్ లైన్ సర్వేలో ఉద్యోగులంతా తమ అభిప్రాయాలను తెలియజేయాలని సర్క్యులర్ జారీ చేశారు. https://www.telangana.gov.in/telanganarising లింక్ ద్వారా సర్వేలో పాల్గొనాలన్నారు.

# తెలంగాణలో ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలపై తనిఖీలు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని 21 ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలో ఈ స్థాయిలో తనిఖీలు నిర్వహించడం ఇదే మొదటిసారి అని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలేజీల పరిస్థితి చూసి అధికారులు విస్తు పోయారు. నల్లగొండలో ఒకే భవనంలో నాలుగు నర్సింగ్ స్కూల్స్, రంగారెడ్డి జిల్లాలో ఒకే భవనంలో 8 నర్సింగ్ స్కూల్స్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హయత్ నగర్‌లో ఒకే భవనంలో 8 నర్సింగ్ స్కూల్స్ ఉండటంతో పాటు పర్మిషన్ తీసుకున్న ప్రాంతాల్లోనూ ఆయా కాలేజీలు లేనట్లు నిర్ధారించారు. క్లినికల్ ప్రాక్టీస్ లేకుండానే నర్సింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారని గుర్తించారు. ప్రజల ప్రాణాలతో ప్రైవేట్ నర్సింగ్ యాజమాన్యాలు చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నర్సింగ్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

# ఏ పని చేసినా వివాదం చేయాలనుకుంటున్నారు



హన్మకొండ, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె హన్మకొండ జిల్లాలో మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. మేడారం టెండర్ల విషయంలో తనకు భిన్నాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. మంత్రిగా నేను ఏ పని చేసినా వివాదం చేయాలనుకుంటున్నారని ఆవేదన చెందారు. ప్రతి విషయం ఓపెన్‌గా మాట్లాడటం నాకు అలవాటన్నారు. నటుడు నాగార్జున విషయంలోనూ నేను మాట్లాడింది వేరు దాన్ని వివాదంగా చిత్రీకరించిన తీరు వేరని అన్నారు. అందుకే మీడియాతో ఓపెన్ గా ఉండటం లేదన్నారు. మూడు ప్రధాన కంపెనీలు మేడారం టెండర్లు వేశాయని, అందులో ఎవరి ఎలిజిబిలిటీ వారిదన్నారు. మంత్రిగా నాకు, నా శాఖ కార్యదర్శికి ప్రతి విషయం నోటీసులో ఉండాలనేదే తన ఉద్దేశం అని తెలిపారు. సీఎం మేడారం పనులపై మంత్రి పొంగులేటిని ఫోకస్ చేయమన్నారు. మేడారం పనులు వేగంగా జరగాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన అని పేర్కొన్నారు. మా ఆధిపత్యాన్ని దెబ్బతీయాలని కొంత మంది రెడ్లు లాబీయింగ్ చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరినో ఏదో చేయడానికి ఢిల్లీ, హైదరాబాద్‌లో లాబీయింగ్ చేయాల్సిన అవసరం నాకు లేదు. ఏది ఉన్నా పార్టీ అధిష్ఠానానికే నేరుగా చెప్పి రాజకీయాలు చేస్తాను అని అన్నారు. అందుకే ఎవరు ఏం అనుకున్నా మంత్రిగా నా బాధ్యతలు నాకు తెలుసు అని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇంజినీర్లకు బిగ్ షాక్



మొదటి పేజీ తరువాయి

అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉండటంతో కోర్టులో కేసు తేలే వరకు ఆస్తుల విషయంలో ఎలాంటి క్రయవిక్రయాలు జరపకుండా వారి ఆస్తులను విజిలెన్స్ వింగ్ నిషేధిత జాబితాలో చేర్చడం హాట్ టాపిక్‌గా మారింది. కాగా, ఈ ఏడాది కాళేశ్వరం కార్యనిర్వాహక ఇంజినీరు నూనె శ్రీధర్ ఇళ్లు, బంధువుల ఇళ్లపై ఏసీబీ దాడులు నిర్వహించగా కళ్లు చెదిరే అక్రమాస్తులు స్వాధీనమైన విషయం తెలిసిందే. నీటి పారుదల శాఖలో ఏఈఈగా చేరిన నూనె శ్రీధర్ జూన్‌లో అరెస్టయ్యే నాటికి ఈఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎక్కువ కాలం కాళేశ్వరం ప్రాజెక్టులోనే పని చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించిన ఏసీబీ. శ్రీధర్, ఆయన భార్య, కుమారుడు, కుమార్తె, బినామీల పేరు మీద మొత్తం రూ.110 కోట్లకుపైగా ఆస్తులను కూడబెట్టినట్లుగా గుర్తించారు. ప్రాణహిత- చేవెళ్ల, సుజల స్రవంతి ఎత్తిపోతల పథకంతో పాటు రీడిజైనింగ్ అనంతరం కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో చీఫ్ ఇంజినీరుగా కీలక పాత్ర పోషించిన భూక్యా హరిరాంను ఈ ఏడాది మేలో ఏసీబీ అరెస్టు చేసింది. ఆ సమయంలో ఆయన గజ్వేల్ ఈఎన్సీగా, కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి నిధులు సమకూర్చిన కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఎండీగా ఉన్నారు. హరిరాం అరెస్టు అనంతరం నీటిపారుదల శాఖ ఆయనను సస్పెండ్ చేసింది. ఇక నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా పనిచేసి రిటైర్ అయిన చీటి మురళీధర్‌పై ఈ ఏడాది జులైలో ఏసీబీ దాడులు చేసిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తులను గుర్తించి అరెస్టు చేసింది. పట్టుబడిన ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్ ధర ప్రకారం రూ.100 కోట్లకుపైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

# ఊహించని మలుపు తిరిగిన హర్యానా ఐపీఎస్ ఆత్మహత్య

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): కులవివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హర్యానా ఐపీఎస్ వై.పూరణ్ కుమార్ ఆత్మహత్య కేసు ఊహించని మలుపు తిరిగింది. పూరణ్ కుమార్ ఆత్మహత్య కేసు విచారణ చేస్తున్న టీమ్‌లో ఉన్న ఏఎస్ఐ సందీప్ కుమార్ మంగళవారం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్యకు ముందు సందీప్ కుమార్ సూసైడ్ లెటర్ తో పాటు ఓ వీడియోను సైతం రికార్డు చేశాడు. ప్రస్తుతం రోహ్‌తక్ సైబర్ సెల్‌లో పని చేస్తున్న ఐఎస్ఐ సందీప్ కుమార్, ఐఏఎస్ పూరణ్ కుమార్ పై సంచలన ఆరోణలు చేశారు. పూరణ్ కుమార్ జాతి వివక్షతో సిస్టమ్ హైజాక్ చేశారని, రోహ్‌తక్ రెంజ్‌లో నియమితులయ్యాక పూరణ్ కుమార్ నిజాయితీపరులైన పోలీసు అధికారుల స్థానంలో అవినీతిపరులైన అధికారులను నియమించుకోవడం మొదలు పెట్టారని ఆరోపించారు. వీరంతా ఫైళ్లను బ్లాక్ చేసి పిటిషనర్లకు ఫోన్ చేసి మానసికంగా హింసించారని డబ్బు అడిగారని ఆరోపించారు. బదిలీల కోసం మహిళా పోలీసు సిబ్బందిని లైంగికంగా దోపిడీ చేశారని ఆరోపించారు. పూరణ్ అవినీతి మూలాలు చాలా లోతుగా ఉన్నాయని తనపై వచ్చిన ఫిర్యాదుకు భయపడి అతను ఆత్మహత్య చేసుకున్నాడని సందీప్ కుమార్ ఆరోపించారు. కాగా హర్యానా పోలీస్ శాఖలో అధికారుల వరుస ఆత్మహత్యలు సంచలనంగా మారాయి.


# గురుకులాకు నిధులు విడుదల మాటలు నీటి మూటలేనా?

మొదటి పేజీ తరువాయి



మాటలకు, చేతలకు పొంతన ఉండదు అనడానికి గురుకులకు కేటాయించిన చాలీ చాలని నిధులు మరో ఉదాహరణ అని విమర్శించారు. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం 60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రూ. 12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ. 100 కోట్లు కేటాయించే మనసు రాలేదా? అని నిలదీశారు. కమీషన్లు రావనే గురుకులకు నిధులు కేటాయించడం లేదా? ప్రశ్నించారు. మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి లేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? అని నిలదీశారు. ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూ మంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గమన్నారు. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? అని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడు చెల్లిస్తారు? అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్ లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడు చెల్లిస్తారు? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో ఈ సమస్యలకు పరిష్కారం ఎలా చూపుతారు? గణితం ఉపాధ్యాయులు నియమించాలని నిన్న మెదక్ జిల్లా చేగుంట గురుకులం విద్యార్థులు రోడ్డెక్కారు? పురుగులన్నం మాకొద్దు అంటూ నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు? గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? అని ప్రశ్నల వర్షం కురిపించారు. బడి పాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. రేవంత్ రెడ్డి 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారని, విష వలయాలుగా మార్చారని ఆరోపించారు. గ్రీన్ చానెల్ లో గురుకులాలు, వసతి గృహాల బిల్లులు చెల్లిస్తామన్న మాటలు ఇంకెప్పుడు కార్యరూపం దాల్చుతాయన్నారు. గురుకులాల కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, గురుకులాల అద్దె బకాయిలు, నెలలుగా పెండింగ్ లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు, మెస్, కాస్మొటిక్, స్టిచ్చింగ్ ఛార్జీలు వెంటనే చెల్లించాలని, 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఏపీ దూకుడు



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్ : పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న విషయం తెలిసిందే. కానీ ఈ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇటీవలే ఏపీ ప్రభుత్వం కొత్త టెండర్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌పై తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా టెండర్‌ను రద్దు చేయాలని సీడబ్ల్యూసీకి లేఖ రాసింది. బనకచర్ల టెండర్, సర్వే నిలిపివేయాలని విజ్ఞప్తి చేసింది. ఎట్టి పరిస్థితుల్లో పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆమోదించవద్దని కోరింది. పోలవరం డీపీఆర్‌కు విరుద్ధంగా ఈ టెండర్ ఉందని తెలంగాణ ఆరోపించింది. కాగా, ఇటీవలే ఈ ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. 'బనకచర్లపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా తెలంగాణ అభ్యంతరాలు తెలిపాం. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ మేం ఆలమట్టి ఎత్తు పెంపును వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై మేం ట్రైబ్యునల్ ఎదుట సమర్థంగా వాదనలు వినిపించాం. ఈ విషయంలో రాజీ పడబోం అని ఉత్తమ్ వివరించారు.

# చిన్నారులను దీవించిన మడికొండ బ్రదర్స్



పరకాల, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులోని మడికొండ ప్రమీల క్రీ.శే. కుమారస్వామి కుమారుడు. మడికొండ రాజు సుమల కూతురు. చి. రియాన్షి కర్ణవేదన కార్యక్రమం

మరియు కుమారుడు. చి. రీత్విక్ తేజ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, పాల్గొన్న బంధు, మిత్రులు.

# ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమము

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము తేదీ.15. 10.2025 నుండి 14.11.2025 వరకు నెలరోజుల పాటు పక్షసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టబడునని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. కిరణ్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధని పికార్నో వైరస్ వలన సోకుతుందని ఈ వ్యాధి పశు వులలో సోకడం వలన మరణాలు తక్కువే అయినప్పటికీ వాటిలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తిసామర్థ్యం కుంటుపడుతుందని, ఈ వ్యాధి పశువులలో వస్తే పాడి రైతులు ఆర్థికంగా ఎక్కువ నష్టం వస్తుందని ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వరం ఎక్కువగా ఉండి నోరు మరియు గిప్పల మధ్య గుబ్బలు ఏర్పడి చితికిపోయి నశించిపోతాయని నోటి నుండి సొంగ కారుతుందని పాల దిగుబడి తగ్గుతుందని మరియు వ్యవసాయానికి ఉపయోగించే పశు వులు పనిచేయలేవని కావున రైతులు ఆర్థికంగా నష్టపోతారన్నారు. కావున, ఈ జబ్బు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు తమ పశువులకు (తెల్ల పశువులు మరియు గేదెలు) నాలుగు నెలలు వయసు పడిన వాటికి అన్నింటికీ టీకాలు వేయించుకోవలసినదిగా రైతులకు కోరారు. మండల పశు వైద్యాధికారులు టీకా కార్యక్రమము తేదీ.15.10. 2025 నుండి 14.11.2025 వరకు ప్రతిరోజు ఏ గ్రామంలో ఉంటుందో గ్రామ పంచాయతీ సెక్రటరీలకు మరియు రైతులకు ముందుగా సమాచారం తెలియపరస్తారన్నారు. కావున, అందరూ తప్పకుండా తమ పశువులకు టీకా వేయించుకోగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# పిచ్చిరెడ్డి, లీలా భాయ్‌లకు నివాళులు అర్పించిన పోరిక గోవింద్ నాయక్






ములుగు, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామ మాజీ సర్పంచ్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ వెంకట్ రెడ్డి సోదరుడు తుమ్మ పిచ్చి రెడ్డి తెల్లవారుజామున మరణించగా ఈరోజు ఉదయం మండల పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి గ్రామానికి చెందిన ఇతర నాయకులతో కలిసి పిచ్చి రెడ్డి నివాసంలో ఆయన భౌతికాయాన్నికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాపం తెలియజేశారు.

# అకాల వర్షాలతో అల్లాడుతున్న రైతులు

## పత్తి పంటల తీవ్ర నష్టం.. కంటతడి పెట్టిన రైతులు



రేగొండ, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండలంలోని గ్రామాలలోని రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రైతులు అధికంగా పండించే పత్తి పంటలు అకాల వర్షాలతో చేతికొచ్చిన పత్తి పంట నేలపాలు కావడంతో కన్నీరు పెడుతున్న రైతులు, అకస్మాత్తుగా వచ్చిన వర్షాలతో పత్తి నేల రాలిపోయింది. లక్షల కొద్ది అప్పుగా తెచ్చి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు ఒక్కసారిగా వర్షాలు అధికం అవడంతో తీవ్ర నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న మాకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఆరుకాలం కష్టం చేసి పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలతో రోడ్డున పడ్డామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.

# దీపావళి బోనస్ సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలి

## టీబీజీకేఎస్ సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ అవినాష్ రెడ్డి రత్నం



భూపాలపల్లి అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని

సింగరేణి బొగ్గు గని కార్మికులు దీపావళి పండుగ ముందు ఆనందం పంచుకోవాల్సిన ఈ సమయంలో, సింగరేణి యాజమాన్యం గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని తెలంగాణ బొగ్గు గని కర్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ఇంకా వారం రోజులు కూడా లేనప్పటికి దీపావళి బోనస్ సర్కులర్ ఇప్పటివరకు విడుదల చేయలేదు. ఇది సింగరేణి కార్మికుల కుటుంబాల పండుగ వాతావరణాన్ని ఆనందంగా జరుపకోవడం జరిగేలాలేదని బాధపడుతున్నారు అని, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితెలా సమ్మయ్య గారు, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వారు తెలిపారు. సంస్థకు వెన్నెముకలైన కార్మికులు ఏడాది పొడవునా చెమటోడ్చి కంపెనీలో పనిచేస్తున్నారు. పండుగ వేళల్లో వారికి బోనస్ ఇవ్వడం యాజమాన్య నిర్లక్ష్యం వ్యవహారిస్తున్నారని. ఇప్పటికీ బోనస్ చెల్లించకపోవడం సింగరేణి చరిత్రలో షోసనీయం. వెంటనే పి.ఎల్.ఆర్ బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ఊరుకునేదిలేదని ఇది కేవలం ఆర్థిక విషయమే కాదు, కార్మికుల గౌరవాన్ని దెబ్బతీయడమే అని, వారన్నారు. అదేవిధంగా, గుర్తింపు సంఘం మరియు ప్రాతినిధ్య సంఘం డిసెంబర్ 27తో తమ కాలపరిమితి ముగియబోతోందని గుర్తుచేస్తూ, వీళు ళ్ళ గతంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా అమలు చేయలేదని కార్మికుల సంక్షేమం, స్వంతింటి పథకం, 250 గజాల స్థలం, 20 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం,హక్కులు, భద్రత, ప్రమోషన్లు వంటి అంశాలపై ఎటువంటి ప్రయత్నం చేయలేదని, కార్మికులను మోసం చేసి తమ కుర్చీలు కాపాడుకునే దిశగా మాత్రమే వారు వ్యవహరిస్తున్నారు అని వారు ఆరోపించారు. శిక్షణ పూర్తిచేసుకున్న మాజీ కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ఇప్పటికే వైద్య పరీక్షలు పూర్తయిన పిల్లలకు వెంటనే వీటీసీ లెటర్లు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలు నెలల తరబడి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారు. వారి భవిష్యత్తును చీకటిలోకి నెట్టకూడదు అని వారు గుర్తింపు సంఘం కొత్త హక్కులను తేవాడేమో కానీ ఉన్న హక్కును మెడికల్ బోర్డుని పొడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. టీబీజీకెఎస్ సంఘం ప్రభుత్వానికి, యాజమాన్యానికి డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేశారు. వీరు ఇచ్చిన హామీలపై కార్మికుల ప్రతి గడప గడపకు వారు కార్మికులకు చేసిన అన్యాయంపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తెలిజెయనున్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు, ధర్నాలు, ర్యాలీలు చేపట్టి, అవసరమైతే పూర్తి స్థాయి సమ్మె దాకా వెళ్తామని. కార్మికుల హక్కుల కోసం చివరి ఊపిరి వరకు పోరాడతామని. సింగరేణి కార్మికుల కష్టానికి గౌరవం రాకపోతే, పండుగలు జరుపుకునే పరిస్థితి ఉండదు అని వారు స్పష్టం చేశారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ప్రజలు, ఉద్యోగులు పాల్గొనాలి

ములుగు, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటును రూపొందిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ప్రతి ఒక్క పౌరుడి భాగస్వామ్యం ఉండేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో రాష్ట్రంలో వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సర్క్యులర్ జారీ చేసింది. ఈ నెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే యొక్క లింక్ ను, క్యూ ఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా రామ క్రిష్ణా రావు జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను http //www.telangana.gov.in/telanganarising/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని సీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

TELANGANA RISING 2047

Take Citizen Survey Now

# ప్రతి కళాశాలలకు కాంగ్రెస్ బాకీ కార్డు

## ప్రశ్నిద్దాం బాకీ వసూల్ చేద్దాం

## బిఆర్ఎస్వి జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్



భూపాలపల్లి, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మరియు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్వి జిల్లా విద్యార్థి విభాగం నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విద్యార్థులకు ఇచ్చిన హామీలను, నెరవేర్చకుండా మాయ చేస్తున్న ఈ మాయ ప్రభుత్వానికి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఇప్పటి వరకు ఒక్కో విద్యార్థి కి ఎంత బాకీ పడ్డాదో తెలియచేస్తూ, ఈ రోజు ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో, ప్రతి క్లాస్ రూమ్ కీ వెళ్ళి బాకీ కార్డు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా నాయకులు దిలీప్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ వద్దకు వచ్చినప్పుడు మాకు ఇచ్చిన హామీలు ఎక్కడ అని ప్రశ్నించాలని కోరుతూ విద్యార్థులకు ఇస్తా అన్నటువంటి విద్యా భరోసా ఎక్కడ? విద్యార్థినిలకు స్కూటీ ఎక్కడ.. నిరుద్యోగ భృతి ఎక్కడ.

**ఫీజు రియంబర్స్ మెంట్ ఎక్కడ..**

డిగ్రీ పూర్తయిన విద్యార్థులు తమ యొక్క సర్టిఫికెట్లను తీసుకోవాలంటే యూనివర్సిటీకి కోర్స్ ఫీజు కట్టలేక విద్యార్థులు వారి సర్టిఫికెట్లను తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారు స్కాలర్షిప్ సైట్ ఓపెన్ కాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఏదైతే ఫీజు రీయంబర్స్మెంట్ ఉందో తక్షణమే రిలీజ్ చేయాలని బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం పక్షాన డిమాండ్ చేస్తున్నారు విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం తరపున కాంగ్రెస్ బాకీ కార్డు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఎస్ వి నాయకులు కొమ్ము దేవేందర్ యాదవ్ బానోతు మహేశ్వర్ నాయక్ ఉల్లి మోహన్, రవి కిరణ్, హరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన పనులను పరిశీలించిన కలెక్టర్



జనగామ జిల్లా, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): మంగళవారం జనగామ మండలం పెంబర్తి గ్రామం వద్ద రూ.5 కోట్ల తో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని జాప్యం తగదన్నారు. పనులు నాణ్యతాపరంగా చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ ఉన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు

అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు

లబ్ధిదారులు వారం రోజుల్లో పనులు ప్రారంభించాలి

అధికారులు లబ్ధిదారులకు బిల్లులు అందించాలి



జనగామ జిల్లా, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, అందుకే సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 256మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే డిఆర్ డిఏ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వ్యవసాయ మోటార్లను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల స్వంత ఇంటి కల ను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 22వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందని అన్నారు. ఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 3వేల 500 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 3360ఇండ్ల కు మంజూరు పత్రాలు అందజేశామని, అందులో 95శాతం ఇండ్ల పనులు ప్రారంభమై వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. రాబోయే 2,3 నెలలలో మరో 3,500ఇల్లు రాబోతున్నాయని అర్హులైన వారు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎవరికీ కూడా ఒక్క రూపాయి లంచం ఇవ్వవద్దని అన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్యాంక్ అకౌంట్ తో ఆధార్ లింకేజి వంటి వాటిని సరిచూసుకోవాలని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ సకాలంలో బిల్లులు వచ్చే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఆర్థిక వెసులుబాటు లేని వారికీ మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసే విధంగా ఎంపిడివో లు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన పేద ప్రజలకు స్వంత ఇంటి కల ను నెరవేర్చాల్లన్నదే నా కోరిక అని వెల్లడించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షపాతిగా నిలిచిందని కడియం కావ్య అన్నారు. మహిళలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కె వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తుందని చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాయకత్వంలో ఆ ప్రాంతం అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి 1,075 కోట్లతో నియోజకవర్గంలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఎంపీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనగామ, హన్మకొండ జిల్లాల హౌసింగ్ పీడీలు మాతృ నాయక్, హరికృష్ణ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, డిఈలు, ఏఈలు, ఎంపిడివోలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తిలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అభ్యసన స్థాయిలను పరీక్షించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకుని వంట గదులను పరిశీలించి మెనూ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న మెనూ చార్ట్ ను జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలలోని వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ రాణి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి, భరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడపడుచుల పాలిట వరం

**మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు**



వరంగల్ జిల్లా, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచుల పాలిట వరమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి లోని వరంగల్ , ఖిలావరంగల్ మండలాలకు చెందిన 530 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 30 లక్షల 61 వేల 480 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను, 103 మందికి 35 లక్షల 37 వేల 700 రూపాయల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ చెక్కులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ

ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేదల కుటుంబాలు వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నదని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర వంటి వాటిని ప్రవేశపెట్టి రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందనితెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళుతున్నట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే 4వేల పైగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, అర్హత గల వారు దరకాస్తూ చేసుకోవాలన్నారు.

ప్రతి నియోజకవర్గంకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రభుత్వం 200 కోట్లను నిధులు కేటాయించిందని, త్వరలోనే వరంగల్ తూర్పు లో భూమి పూజ చేస్తామన్నారు.

త్వరలోనే సమీకృత వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తెలిపారు. కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, ఉమా దామోదర్, పోశాల పద్మ, చింతాకుల అనిల్, భోగి సువర్ణ, కావేటి కవిత, పల్లం పద్మ, గుండు పూర్ణ చందన, డిఆర్ ఓ విజయలక్ష్మి, ఉప కమిషనర్ ప్రసన్నారాణి, తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శ్రీలత, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సునీతకు కేసీఆర్ బీ-ఫామ్ అందజేత

**పార్టీ తరపున రూ. 40 లక్షల చెక్కును అందజేత**



హైదరాబాద్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ-ఫామ్ అందజేశారు. ఎన్నికల ఖర్చు కోసం పార్టీ తరపున రూ. 40 లక్షల చెక్కును మాగంటి సునీతకు అందజేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించబడుతున్నాయి. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఈరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల మధ్య నామినేషన్ దాఖలు చేయనున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ సమయంలో ఎలాంటి హంగులు లేకుండా, కేవలం నలుగురితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

# నీటిపారుదలశాఖలో భారీగా ఇంజినీర్ల బదిలీలు




హైదరాబాద్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీటిపారుదలశాఖలో భారీగా క్షేత్రస్థాయిలో ఇంజినీర్లను బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేయగా ఇందులో హైదరాబాద్ సర్కిల్ పరిధిలో 60 మందికి పైగా ఇంజినీర్లు బదిలీ అయ్యారు. చెరువులు, కుంటల్లో నిర్మాణ సంస్థలకు ఇళ్ల నిర్మాణాలకు అనుమతలు కోసం ఎన్‌వోసీల జారీ విషయంలో వస్తున్న ఆరోపణలు రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఈ ఎన్‌వోసీ విషయంలో ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు ఉన్నారు.

# సిట్ అధికారులకు ప్రభాకర్ రావు సమాచారం ఇవ్వాల్సిందే



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో సంచలన సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మంగళవారం సుప్రీం కోర్టులో జస్టిస్ నాగరత్న ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ మేరకు మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు ఏ మాత్రం సహకరించడం లేదని ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌తో పాటు ఇంటిరిమ్ ప్రొటెక్షన్‌ను రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే ఇరు పక్షాల వాదనలు పూర్తిగా విన్న ధర్మానసం సంచలన ఆదేశాలు జారీ చేసింది. కేసులో సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం విచారణ అధికారులకు ఇవ్వాల్సిందేనని కామెంట్ చేసింది. అదేవిధంగా యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం నాశనం చేసినట్లుగా నిందితుడు ప్రయత్నించనట్లుగా తేలితే తదుపరి చర్యలపై తాము నిర్ణయం తీసుకుంటామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

# గ్రూప్-2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్-2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరుగనుంది. మొత్తం 782 మంది గ్రూప్-2 అభ్యర్థులు ఈ సందర్భంగా నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే, సర్టిఫికెట్ల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే రెవెన్యూ, హోమ్, జీఏడీ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# యువ మహిళా క్రికెటర్లకు హెచ్‌సీఏ బంపరాఫర్

## అండర్-19 జట్టులో చోటు కోసం పోటీపడే సువర్ణావకాశం

## అక్టోబరు 15, 16 తేదీల్లో ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్




హైదరాబాద్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ యువ మహిళా క్రికెటర్లకు బంపరాఫర్ ఇచ్చింది. భారత అండర్-19 వుమెన్ జట్టులో చోటు కోసం పోటీపడే సువర్ణావకాశం కల్పించింది. ఇందుకోసం అక్టోబరు 15, 16 తేదీల్లో ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇందులో సత్తా చాటిన మహిళా క్రికెటర్లు 2025-26 సీజన్‌కు గానూ భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహించే టోర్నీల్లో భాగం కావొచ్చని హెచ్‌సీఏ ఈ సందర్భంగా తెలిపింది. ఇక పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళా క్రికెటర్లకు ఉండాల్సిన అర్హతలను కూడా మంగళవారం వెల్లడించింది. ప్రతి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఈ నోటిఫికేషన్ గురించి స్థానిక ప్లేయర్లకు సమాచారం అందించాలని ఆదేశించింది.

**రిజిస్ట్రేషన్ వివరాలు**

- అక్టోబరు 15 2025న ఉదయం తొమ్మిది గంటల నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆరంభం
- మధ్యాహ్నం 12- సాయంత్రం 5 గంటలకు వరకు ట్రయల్స్
- అక్టోబరు 16న కూడా ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రిజిస్ట్రేషన్, ట్రయల్స్ ప్రక్రియ

**వేదిక**

- ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉప్పల్, హైదరాబాద్.

**నోట్:** జిల్లాల నుంచి వచ్చే క్రికెటర్లు అక్టోబరు 15న రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోనట్లయితే అక్టోబరు 16న ఉప్పల్‌లో ఉదయం 9- సాయంత్రం ఐదు గంటల వరకు రిపోర్టు చేయవచ్చు.

**అర్హత**

- 01.09.2006న లేదంటే ఆ తర్వాత జన్మించిన మహిళా క్రికెటర్లకు మాత్రమే ఈ అవకాశం

**ప్లేయర్లు పాటించాల్సిన నిబంధనలు**

- ఉప్పల్‌లోని RGICSలో గేట్ 1 వద్ద ప్లేయర్లంతా రిపోర్టు చేయాలి.
- ప్రతీ ప్లేయర్ తమ క్రికెట్ కిట్, తెలుపు రంగు దుస్తులు వెంట తెచ్చుకోవాలి.
- గుర్తింపు పత్రాలను తప్పక తీసుకురావాలి.

1. పుట్టినరోజును ధ్రువీకరించే బర్త్ సర్టిఫికెట్ ఒరిజినల్ డిజిటల్ కాపీ, దానితో పాటు జిరాక్స్ ఫొటోకాపీని తీసుకురావాలి.
2. ఒరిజినల్ ఫుల్ సైజ్ ఆధార్ కార్డుతో పాటు దాని జిరాక్స్ ఫొటోకాపీ కూడా తెచ్చుకోవాలి.
3. ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటో తీసుకురావాలి.

# నేడు తెలంగాణ మంత్రి వర్గ సమావేశం




హైదరాబాద్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రి వర్గ సమావేశం రేపు మధ్యాహ్నం 3.00 గంటలకు జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశం తెలంగాణ సచివాలయం 6వ అంతస్తులోని కేబినెట్ సమావేశం హాల్లో నిర్వహించనున్నారు. మంత్రులు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని ప్రధాన కార్యదర్శి ఆదేశాల్లో పేర్కొన్నారు. కాగా, సీఎం రేవంత్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టులు, పలు అంశాలపై ఇందులో చర్చించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో 40 పేజీల పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ విచారణ గురువారం ఉండే అవకాశం ఉంది.

# కెసిఆర్ ఫోటో లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా కవిత యాత్ర



హైదరాబాద్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా యాత్ర చేయాలని నిర్ణయించారు. అక్టోబర్ చివరివారంలో యాత్ర ప్రారంభించాలని ఫిక్స్ అయ్యారు. తెలంగాణలో అన్ని జిల్లాల మీదుగా యాత్ర కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు. మాజీ సీఎం, స్వయానా తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా యాత్ర చేయాలని నిర్ణయించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో యాత్ర పోస్టర్లు డిజైన్ చేయాలని జాగృతి శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ మేధావులు, విద్యావంతులతో ఇటీవల కవిత వరుసగా భేటీలు అవుతున్నారు. ఈరోజు యాత్ర పోస్టర్ విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం, బీసీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా పెట్టుకొని పనిచేస్తామని తెలిపారు. బీసీల హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడుతామని స్పష్టం చేశారు.

# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

- **ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు**
- **పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ**



**చండీఘడ్, అక్టోబర్ 14:** హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగించారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర జిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# బాదంపప్పును పొట్టుతో తినాలా..?

## పొట్టు తీసేసి తినాలా..? ఎలా తింటే మేలు చేస్తుంది..?

ఆరోగ్యంగా ఉండడం కోసం పౌష్టికాహారాలను తినాలన్న విషయం అందరికీ తెలిసిందే. పౌష్టికాహారాలను తింటే శరీరానికి కావల్సిన అన్ని పోషకాలు లభిస్తాయి. దీంతో అనేక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అయితే పౌష్టికాహారాల విషయానికి వస్తే వాటిల్లో బాదంపప్పు ముందు వరుసలో నిలుస్తుందని చెప్పవచ్చు. దీన్ని రోజూ తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. అయితే బాదంపప్పును పొట్టు తీసి తినాలని కొందరు అంటారు. పొట్టుతోనే తినాలని మరికొందరు సూచిస్తారు. మరి ఇందులో నిజం ఎంత ఉంది..? అసలు బాదంపప్పును పొట్టుతో తినాలా, పొట్టు తీసి తినాలా..? నీటిలో నానబెట్టి తింటే ఏం జరుగుతుంది..? వంటి విషయాలకు గాను నిపుణులు సమాధానాలు చెబుతున్నారు. ఇక ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



**పొట్టు తీసి తింటే..**

బాదంపప్పు పొట్టులో టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా అడ్డుకుంటాయి. కనుక బాదంపప్పును పొట్టు తీసి తినాల్సి ఉంటుంది. అలాగే బాదంపప్పు పొట్టులో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఐరన్, జింక్, క్యాల్షియం, మెగ్నిషియం వంటి మినరల్స్‌కు అతుక్కుంటుంది. మనం తిన్న ఆహారంలో ఈ పోషకాలు ఉంటే వాటిని శరీరానికి అందకుండా అడ్డుకుంటుంది. కనుక ఈ కారణం వల్ల కూడా బాదంపప్పును పొట్టు తీసేసి తినాల్సి ఉంటుంది. అలాగే బాదంపప్పు పొట్టులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొందరికి సరిగ్గా జీర్ణం కాదు. జీర్ణ సమస్యలను సృష్టిస్తుంది. గ్యాస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక బాదంపప్పును పొట్టు తీసి తింటే మంచిది. ఆయుర్వేద కూడా బాదంపప్పును పొట్టు తీసే తినాలని చెబుతోంది. బాదంపప్పును నీటిలో నానబెట్టి పొట్టు తీసి తింటే ఇంకా మంచిదని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**పొట్టుతో తింటే..**

అయితే బాదంపప్పు పొట్టులోనూ అనేక పోషకాలు ఉంటాయి. ఈ పొట్టులో ఫైబర్‌తోపాటు పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. పొట్టు తీసేసి తింటే ఈ పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. కనుక బాదంపప్పును పొట్టుతో తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. బాదంపప్పు పొట్టు వల్ల మనకు ఎలాంటి హాని కలగదు. కానీ అజీర్తి ఉన్నవారు, పోషకాహార లోపం సమస్యలు ఉన్నవారు మాత్రం బాదంపప్పును నీటిలో నానబెట్టి పొట్టు తీసి తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దీని వల్ల సులభంగా జీర్ణం అవడంతోపాటు కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇలా బాదంపప్పును ఎవరి సౌకర్యానికి తగినట్లు వారు తినవచ్చు. ఇక బాదంపప్పును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**బాదంపప్పుతో కలిగే లాభాలు..**

నానబెట్టి పొట్టు తీసిన బాదంపప్పును తింటే తేలిగ్గా జీర్ణమవుతుంది. మన శరీరానికి కావల్సిన ఆరోగ్యకరమైన కొవ్వులు సులభంగా లభిస్తాయి. బాదంపప్పును తినడం వల్ల విటమిన్ ఇ, రైబోఫ్లేవిన్, ఎల్-కార్నిటైన్ అనే పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. మెదడు యాక్టివ్‌గా మారేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, మెగ్నిషియం, పొటాషియం మన శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పప్పును తింటుంటే బరువు తగ్గుతారు. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. అలాగే శిరోజాలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇలా బాదంపప్పుతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అసలు మనకు నిద్ర ఎందుకు అవసరం..?

## రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించకపోతే ఏమవుతుంది..?



నిద్ర అనేది మనిషి శరీరానికి అత్యవసరం. సరైన మోతాదులో నీళ్లను తాగడం, వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ఎంత అవసరమో రోజూ తగినన్ని గంటల పాటు నిద్రించడం కూడా అంతే అవసరం. నిద్రించడం వల్ల మెదడు పునరుత్తేజం చెందుతుంది. మెదడు కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. రోజంతా మనం చేసే పనులను జ్ఞాపకాల రూపంలో మెదడు భద్రపరుచుకునేందుకు నిద్ర ఉపయోగపడుతుంది. మన జ్ఞానం, తెలివితేటలు, నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు మెదడుకు నిద్ర అవసరం అవుతుంది. నిద్ర వల్ల శరీరం కూడా తన భాగాలకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. ముఖ్యంగా కణజాలాలు మరమ్మత్తులకు గురవుతాయి. కండరాలు, కణాలు నిర్మాణమవుతాయి. నిద్ర వల్ల శరీరం వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తుంది. హార్మోన్లు సక్రమంగా పనిచేస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇలా నిద్ర వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది.

**అనేక సమస్యలు..**

అయితే రోజూ తగినన్ని గంటలపాటు కచ్చితంగా నిద్రించాల్సి ఉంటుంది. నిద్ర అనేది వ్యక్తిని, వయస్సును, వాతావరణ పరిస్థితులను బట్టి ఒక వ్యక్తి రోజుకు ఎన్ని గంటలపాటు నిద్రించాలి అనే సమయం మారుతుంది. సాధారణంగా రోజుకు 6 నుంచి 8 గంటల పాటు అయినా సరే నిద్రించాలని వైద్యులు చెబుతుంటారు. అయితే సరిగ్గా నిద్రించకపోతే అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. చురుగ్గా ఉండలేకపోతారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. మతిమరుపు పెరుగుతుంది. ఏ విషయంపై ధ్యాస పెట్టలేకపోతుంటారు. ఆసక్తిగా అనిపించదు. ఎల్లప్పుడూ ఆందోళన, కంగారు, విసుగు ఉంటాయి. నిర్ణయాలను తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తుంటారు. బద్ధకంగా ఉంటారు. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. అతిగా ఆహారం తింటారు. దీంతో బరువు పెరుగుతారు.

**దీర్ఘకాలంలో అయితే..**

దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్య ఉంటే అది తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. నిద్రలేమి వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుంది. జీవక్రియలు మందగిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. మానసిక ఆరోగ్యం సన్నగిల్లుతుంది. శరీరం వ్యర్థాలను బయటకు పంపలేకపోతుంది. దీంతో శరీరం విషతుల్యంగా మారి రోగాలు వస్తాయి. కనుక ఇలా జరగకుండా ఉండాలంటే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాల్సి ఉంటుంది. అయితే నిద్రలేమి సమస్య ఉన్నవారు రోజూ వ్యాయామం చేయడం, ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకోవడం వంటి పనులు చేస్తే ఫలితం ఉంటుంది. అలాగే కొన్ని రకాల ఆహారాలను రాత్రి పూట తీసుకోవడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. ఆ ఆహారాలను తీసుకుంటే నిద్రను ప్రోత్సహిస్తాయి. దీంతోపాటు పలు పోషకాలను కూడా అందిస్తాయి.

**ఈ ఆహారాలను తీసుకోవాలి..**

రాత్రి పూట నిద్ర సరిగ్గా పట్టాలంటే ట్రిప్టోఫాన్, మెలటోనిన్, మెగ్నిషియం, పొటాషియం వంటి పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. ట్రిప్టోఫాన్ లభించాలంటే రాత్రి పూట పాలను తాగాలి. చికెన్, కోడిగుడ్లు, చీజ్, పల్లీలు, గుమ్మడికాయ విత్తనాలు, టోఫు వంటి ఆహారాలను తీసుకుంటే మెలటోనిన్ లభిస్తుంది. వాల్ నట్స్, పిస్తా కూడా మేలు చేస్తాయి. చెర్రీ పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. అలాగే బాదంపప్పు, పాలకూర, అవకాడో, అరటి పండ్లను తింటుంటే మెగ్నిషియం లభిస్తుంది. ఇది కూడా నిద్రను ప్రోత్సహిస్తుంది. చిలగడదుంపలు, ఓట్ మీల్, బ్రౌన్ రైస్, కమోమిల్ టీ వంటి వాటిని తీసుకుంటున్నా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అయితే వీటిని రాత్రి నిద్రకు ఒక గంట ముందు తీసుకుంటే ఫలితం ఉంటుంది. ఇలా నిద్రలేమిని తగ్గించుకోవచ్చు. రోజూ తగినన్ని గంటలపాటు కచ్చితంగా నిద్రించవచ్చు.

# మొలకలను ఇంట్లోనే ఇలా సులభంగా తయారు చేయండి..

## వీటిని తినే విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!

మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అనేక బలవర్ధకమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మొలకలు కూడా ఒకటి. పెసలు, పల్లీలు, శనగలు తదితర గింజలను నీటిలో నానబెట్టి వాటితో మొలకలను తయారు చేస్తారు. మొలకలు చాలా బలవర్ధకమైన ఆహారంగా చెప్పవచ్చు. కానీ చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఆసక్తిని చూపించరు. మొలకలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మొలకలను చాలా మంది సాధారణంగా బయట కొంటుంటారు. కానీ కాస్త శ్రమిస్తే వీటిని ఇంట్లోనే మనం ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. మొలకలను తయారు చేసేందుకు పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. అన్ని రకాల గింజలను కొంత మోతాదులో తీసుకుని అన్నింటినీ కలిపి చాలా సులభంగా మొలకలను తయారు చేయవచ్చు.

**మొలకల తయారీ ఇలా..**

ఆయా గింజలను తీసుకుని శుభ్రంగా కడిగి వాటిని ముందుగా 8 నుంచి 10 గంటల పాటు నీటిలో నానబెట్టాల్సి ఉంటుంది. తరువాత వాటిని నీటి నుంచి తీసి శుభ్రమైన వస్త్రంలో ఉంచి చుట్టాలి. అనంతరం వాటిని ఒక పాత్రలో ఉంచి మీద మూత పెట్టాలి. 24 నుంచి 48 గంటల పాటు వేచి చూస్తే ఆ గింజలకు మొలకలు వస్తాయి. తరువాత వాటిని తీసి మళ్లీ కాస్త కడిగి అనంతరం వాటిని తినవచ్చు. ఇలా ఇంట్లోనే సులభంగా మొలకలను తయారు చేసుకోవచ్చు. అయితే మనం ఎంచుకునే గింజలను బట్టి అవి మొలకలుగా మారేందుకు సమయం పడుతుంది. పల్లీలు, పెసలు, శనగలు దాదాపుగా ఒకే సమయంలో మొలకలుగా మారుతాయి. కనుక వీటిని అన్నింటినీ ఒకేసారి నానబెట్టి ఒకేసారి మొలకలుగా మార్చేందుకు వస్త్రంలో చుట్టి ఉంచవచ్చు. కానీ ఇతర గింజలకు మాత్రం ఇంకాస్త ఎక్కువ సమయం పడుతుంది. కనుక అలాంటి గింజలను విడిగా నానబెట్టి మొలకలుగా మార్చాల్సి ఉంటుంది.

**మొలకలను తినే విషయంలో..**

మొలకలను నేరుగా తినేందుకు కొందరు ఇష్టపడరు. అలాంటి వారు మొలకలను పెనంపై కాస్త వేయించి ఉప్పు, కారం లేదా మిరియాల పొడి వంటివి చల్లి తినవచ్చు. లేదా సలాడ్ రూపంలో మొలకలను తయారు చేసి తినవచ్చు. అయితే మొలకలను ఎట్టి పరిస్థితిలోనూ శుభ్రంగా కడిగిన తరువాతే తినాల్సి ఉంటుంది. సాధారణంగా మొలకలు బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి. కనుక అలాగే తింటే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ బారిన పడే అవకాశాలు ఉంటాయి. కనుక మొలకలను బాగా కడిగాకే తినాల్సి ఉంటుంది. మొలకలపై మిరియాల పొడి, నిమ్మరసం, నల్ల ఉప్పు వంటివి చల్లి తింటే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఇంకా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మొలకల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఇవి జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. అందువల్ల వీటిని కేవలం ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలోనే తినాల్సి ఉంటుంది. రాత్రి పూట తినకూడదు. సాయంత్రం వ్యాయామం చేసేవారు వ్యాయామం చేశాక వీటిని తినవచ్చు.



**లాభాలు ఇవే..**

మొలకలను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. భిన్న రకాల గింజలతో మొలకలను తయారు చేసి తింటే ఒకేసారి పెద్ద ఎత్తున పోషకాలను పొందవచ్చు. మొలకలను తింటే ప్రోటీన్లు పెద్ద ఎత్తున లభిస్తాయి. అలాగే ఫోలేట్, మెగ్నిషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, విటమిన్లు సి, కె అధికంగా లభిస్తాయి. మొలకల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. షుగర్, బీపీ, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు ఉన్నవారు రోజూ మొలకలను తింటుంటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. మొలకల్లో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గించడంతోపాటు అధిక బరువు తగ్గేలా చేస్తుంది. ఇలా మొలకలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# విటమిన్ ఎ లోపం ఉంటే కనిపించే లక్షణాలు ఇవే..

## అసలు రోజుకు ఇది మనకు ఎంత అవసరం..? ఏమేం ఆహారాలను తినాలి..?

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక పోషకాలు మనకు అవసరం అవుతాయి. వాటిల్లో విటమిన్ ఎ కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక జీవక్రియలను నిర్వహిస్తుంది. అలాగే కంటి చూపును మెరుగు పరిచి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మానవ ప్రత్యుత్పత్తి వ్యవస్థ పనితీరుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే సాధారణంగా విటమిన్ ఎ లోపం వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. గతంలో విటమిన్ ఎ లోపం అధికంగా వచ్చేది. కానీ అవగాహన పెరగడంతో ప్రజలు పౌష్టికాహారం తీసుకుంటున్నారు. విటమిన్ ఎ లోపం రాకుండా జాగ్రత్త వహిస్తున్నారు. కానీ కొందరిలో ఈ లోపం పలు అనుకోని కారణాల వల్ల ఏర్పడుతోంది. విటమిన్ ఎ లోపం ముఖ్యంగా గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల్లో అధికంగా వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. సిస్టిక్ ఫైబ్రోసిస్, క్రానిక్ డయేరియా వంటి వ్యాధులు ఉన్నవారికి కూడా విటమిన్ ఎ లోపం సంభవిస్తుంది.




**విటమిన్ ఎ లోపం ఉంటే కనిపించే లక్షణాలు..**

విటమిన్ ఎ లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. విటమిన్ ఎ లోపం వల్ల చర్మ కణాలు కొత్తగా ఏర్పడడం తగ్గుతుంది. దీంతో చర్మ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా చర్మం ఎల్లప్పుడూ పొడిగా మారి నిర్జీవంగా కనిపిస్తుంది. అలాగే ఎగ్జిమా, దురద, గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు కూడా తరచూ వస్తుంటాయి. విటమిన్ ఎ లోపం ఉన్నవారిలో కంటి సమస్యలు తరచూ వస్తుంటాయి. ముఖ్యంగా కళ్లలో నీరు తగ్గిపోతుంది. దీంతో కళ్లు పొడిగా మారి దురదలు పెడతాయి. దీర్ఘకాలంలో ఇది అంధత్వానికి దారి తీసే ప్రమాదం కూడా ఉంటుంది. విటమిన్ ఎ లోపం మరీ అధికంగా ఉంటే రేచీకటి సమస్య వస్తుంది. రాత్రి పూట చూపు మందగిస్తుంది. విటమిన్ ఎ లోపించిందని చెప్పేందుకు దీన్ని ప్రధాన కారణంగా భావించవచ్చు. అలాగే విటమిన్ ఎ లోపం ఉన్న స్త్రీ, పురుషుల్లో సంతానం కలగరు. ప్రత్యుత్పత్తి అవయవాల పనితీరు సరిగ్గా ఉండదు. కనుక సంతాన లోపం సమస్య ఉంటుంది. పిల్లల్లో ఎదుగుదల లోపం ఉండడం, తరచూ గొంతు లేదా ఛాతి ఇన్‌ఫెక్షన్లు వస్తుండడం, గాయాలు ఆలస్యంగా మానడం, మొటిమలు తరచూ అధికంగా వస్తుండడం వంటివి కూడా విటమిన్ ఎ లోపం ఉందని తెలియజేసే లక్షణాలుగా అర్థం చేసుకోవాలి.

**ఎవరికి ఎంత అవసరం..?**

విటమిన్ ఎ వయస్సును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో అవసరం అవుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 400 మైక్రోగ్రాముల విటమిన్ ఎ అవసరం. 7 నుంచి 12 నెలలు ఉన్నవారికి 500 మైక్రోగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల వారికి 300 మైక్రోగ్రాములు, 4 నుంచి 8 ఏళ్ల వారికి 400 మైక్రోగ్రాములు, 9 నుంచి 13 ఏళ్ల వారికి 600 మైక్రోగ్రాములు, 14 నుంచి 18 ఏళ్ల వారికి (బాలురు అయితే) 900 మైక్రోగ్రాములు, 14 నుంచి 18 ఏళ్ల వారికి (బాలికలు అయితే) 700 మైక్రోగ్రాములు, పురుషులకు 900 మైక్రోగ్రాములు, స్త్రీలకు 700 మైక్రోగ్రాములు, గర్భిణీలకు 770 మైక్రోగ్రాములు, పాలిచ్చే తల్లులకు రోజుకు 1300 మైక్రోగ్రాముల విటమిన్ ఎ అవసరం అవుతుంది. విటమిన్ ఎ మనకు పలు ఆహారాల్లో లభిస్తుంది.

**విటమిన్ ఎ ఉండే ఆహారాలు..**

పాలకూర, బ్రొకొలి, గ్రేప్ ఫ్రూట్, మిరపకాయలు, చీజ్, యాప్రికాట్స్, పిస్తాపప్పు, యాపిల్స్, క్యారెట్లు, కోడిగుడ్లు, అవకాడో, బొప్పాయి, చిలగడదుంపలు, చేపలు తదితర ఆహారాల్లో విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తుంది. విటమిన్ ఎ ఉండే ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే విటమిన్ ఎ లోపం ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను కూడా క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. విటమిన్ ఎ ట్యాబ్లెట్లను కేవలం డాక్టర్లు సూచించిన కాల పరిమితి వరకు మాత్రమే వాడాలి. వీటిని అధికంగా వాడితే దుష్పరిణామాలు ఎదురవుతాయి. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకుంటుంటే విటమిన్ ఎ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. రోగాలు రాకుండా ఉంటాయి.

# రెండో టెస్టులో భారత్ ఘన విజయం

## 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ పై విక్టరీ... గిల్ కెప్టెన్సీలో 2-0తో తొలి సిరీస్ సొంతం




శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా తొలి టెస్ట్ సిరీస్ నెగ్గింది. ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, పర్యాటక జట్టు విండీస్‌ను ఫాలో–ఆన్ ఆడించింది. తొలి టెస్టులో ఎదురైన సీన్ దాదాపు రిపీట్ అయింది. అయితే, వెస్టిండీస్ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్ లో తమ పోరాటాన్ని చూపారు. ఈసారి చాలా ధైర్యంగా, నిలకడగా భారత బౌలర్లను ఎదుర్కొన్న తీరు అమోఘం. అయితే భారత్ ఛేదించడానికి 121 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఇచ్చింది విండీస్ జట్టు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టపోయి 63 పరుగులు చేసింది. ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలినా, భారత్ సునాయాసంగా విజయం సాధించింది. కేఎల్ రాహుల్ ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. కీలక సమయాల్లో నిలకడగా బ్యాటింగ్ చేశాడు. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ (100 పరుగులు) సాధించాడు. ఇప్పుడు రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన స్కోర్‌ను ఛేజింగ్ చేసే క్రమంలో హాఫ్ సెంచరీ చేశాడు. 58 పరుగులతో మ్యాచ్ ముగించాడు. నిన్న మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ త్వరగా అవుట్ అయిన తర్వాత పరిస్థితులను చక్కదిద్దాడు. తాజా ఇన్నింగ్స్ తో టెస్ట్ ఫార్మాట్‌లో రాహుల్ ఖాతాలో 20 అర్ధ సెంచరీలు, 11 సెంచరీలు ఉన్నాయి. సాయి సుదర్శన్ 76 బంతుల్లో 39 పరుగులు చేసి ఔటయ్యాడు. రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లోనూ 87 పరుగులతో రాణించాడు. ఫీల్డింగ్ లోనూ మెరిశాడు. మొదటి టెస్ట్‌లో 50 పరుగులు, ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 129 పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్ 4వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి కేవలం 13 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్ విజయానికి కావాల్సిన పరుగులు చేశారు. విండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఎపెనర్ యశస్వి జైస్వాల్ 219 పరుగులతో సిరీస్‌ను టాప్ స్కోరర్‌గా ముగించాడు. రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను చేసిన 175 పరుగులు సిరీస్ లో అత్యుత్తమ స్కోరు. జైస్వాల్ తర్వాత కేఎల్ రాహుల్ (196 పరుగులు), శుభ్‌మన్ గిల్ (192) ఉన్నారు. వికెట్లలోనూ భారత బౌలర్లు ఆధిపత్యం చెలాయించారు. లెఫ్టార్మ్ స్పిన్నర్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ 12 వికెట్లతో అగ్ర స్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో ఉన్న మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా వరుసగా 10, 8 వికెట్లు తీశారు.

**భారత్ తొలి ఇన్నింగ్స్ 518/5 వద్ద డిక్లేర్**

జైస్వాల్ (175), శుభ్‌మన్ గిల్ (129 నాటౌట్), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) రాణించారు.

కుల్‌దీప్ యాదవ్ (5/82), జడేజా (3/46)

భారత్ రెండో ఇన్నింగ్స్ 124/3

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ : 248 ఆలౌట్

రెండో ఇన్నింగ్స్: 390 ఆలౌట్

కాంప్‌బెల్ (115), షై హెూప్ (103), జస్టి



## విజయం సాధించాలనే ఫాలో ఆన్ ఆడించాం

**టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్**

విజయం సాధించాలనే లక్ష్యంతోనే వెస్టిండీస్‌ను ఫాలో ఆన్ ఆడించామని టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఆఖరి రోజు విజయానికి కావాల్సిన 6 , 7 వికెట్లు తీయడం కష్టమవుతుందని భావించే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశాడు. న్యూఢిల్లీ వేదికగా మంగళవారం ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా 2–0తో క్లీన్ స్వీప్ చేసింది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇదే తొలి సిరీస్ విజయం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ కాగా.. భారత్‌కు 270 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. దాంతో విండీస్‌ను ఫాలో ఆన్ ఆడించి ఇన్నింగ్స్ తేడాతో గెలవాలని భారత్ భావించింది. కానీ ఈ వ్యూహం బెడిసి కొట్టింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై వెస్టిండీస్ పోరాడింది. రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగుల భారీ స్కోర్ చేసింది. దాంతో ఆఖరి రోజు టీమిండియా బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. విండీస్ మరో 100–120 పరుగులు చేసి ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియాకు విజయం కష్టమయ్యేది. ఈ క్రమంలోనే ఫాలో ఆన్ ఆడించడంపై విమర్శలు వచ్చాయి. మ్యాచ్ అనంతరం ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాన్ని శుభ్‌మన్ గిల్ వివరించాడు. ‘భారత జట్టుకు సారథ్యం వహించడం గొప్ప గౌరవం. కెప్టెన్సీకి నేను అలవాటు పడుతున్నాను. పరిస్థితులకు తగ్గట్లు నిర్ణయాలు తీసుకుంటున్నాను. కండిషన్స్‌కు తగ్గట్లు ఏ ఆటగాడు పరుగులు చేస్తాడు..? ఏ బౌలర్ వికెట్ తీస్తాడనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. మాకు సుమారు 300 పరుగుల ఆధిక్యం లభించింది. మేం మళ్లీ బ్యాటింగ్ చేసి 500 పరుగులు చేసినా.. ఆఖరి రోజు 5, 6 వికెట్లు తీయాల్సి వస్తే కష్టమవుతుందని భావించాం. విజయం సాధించాలనే లక్ష్యంతోనే ఫాలో ఆన్ ఆడించాం. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు బ్యాటింగ్ ప్రాక్టీస్ లభించాలనే నితీష్ రెడ్డిని అప్‌దీ ఆర్డర్ ఆడించాం. ఈ మ్యాచ్‌లో అతను బౌలింగ్ చేయలేదు. విదేశాల్లోనే నేరుగా బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఆటగాళ్లు ఒత్తిడికి గురవుతారు. అందుకే స్వదేశంలోనే కొందరి ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి వారిని విదేశీ పర్యటనకు సిద్ధం చేయాలనుకున్నాం. నేను బ్యాటింగ్ వెళ్లినప్పుడు బ్యాటర్‌గానే నిర్ణయాలు తీసుకుంటాను. నేను 3–4 ఏళ్ల వయసు నుంచి బ్యాటింగ్ చేస్తున్నాను. కాబట్టి బ్యాటర్‌గా ఆలోచిస్తాను. ఏం చేసినా జట్టు విజయం కోసమే చేస్తాను. ఆస్ట్రేలియా పర్యటనకు సంబంధించి ఇంకా ఎలాంటి ప్రణాళికలు రచించలేదు. అది సుదీర్ఘ విమాన ప్రయాణం. ఫ్లైట్‌లో కూడా ప్లాన్ చేసుకోవచ్చు.’అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

## విండీస్‌తో రెండో టెస్టులో సిరాజ్ అరుదైన ఫీట్



హైదరాబాదీ ఏస్ పేసర్ మహ్మద్ సిరాజ్ టెస్టుల్లో అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. సోమవారం నాలుగో రోజు వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హెూప్ వికెట్ ను తీసిన అనంతరం ఈ ఏడాది లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా ఈ ఏడాది 8 మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. 1575 బంతులు వేశాడు. రఫ్ గా చెప్పాలంటే 262.3 ఓవర్లను నిలకడగా బౌలింగ్ చేశాడు. మెంత్తంమీద 37 వికెట్లను తీశాడు. అతని సగటు 26.91 కావడం విశేషం. ఓవరాల్ గా తను ఈ ఏడాది టెస్టుల్లో 39 మెయిడిన్లు వేశాడు. అలాగే 996 పరుగులను సమర్పించుకున్నాడు. తన అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన 6–70 కావడం విశేషం. ఇక 42.56 స్ట్రైక్ రేట్ తో 3.79 ఎకానమీ రేటుతో తను బౌలింగ్ చేశాడు. ఓవరాల్ గా తన ఖాతాలో రెండు నాలుగు వికెట్ల ప్రదర్శన, రెండు ఐదు వికెట్ల ప్రదర్శన ఉన్నాయి. వెస్టిండీస్ తో రెండో టెస్టు కుముందు 36 వికెట్లతో జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. తను ఈ ఏడాది 9 మ్యాచ్ లు ఆడి, 276.4 ఓవర్లు వేశాడు. సగటు 28.63 కాగా, 47 మెయిడిన్లను వేశాడు. ఇక వెస్టిండీస్ తో జరుగుతున్న రెండో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్ ను కొనసాగించిన వెస్టిండీస్ సోమవారం నాలుగో రోజు 118.5 ఓవర్లలో 390 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. ఇక ఈ మ్యాచ్ లో నాలుగో రోజు బ్యాటింగ్ చేసి, ఓపెనర్ జాన్ క్యాంబెల్ (199 బంతుల్లో 115, 12 ఫోర్లు, 3 సిక్సర్లు), షాయ్ హెూప్ (214 బంతుల్లో 103, 12 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీలతో సత్తా చాటారు. మూడో వికెట్ కు వీరిద్దరూ కలిసి 177 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో టీమిండియా ముందు 100o రన్స్ టార్గెట్ ఉంచగలిగింది. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, జస్ ప్రీత్ బుమ్రాకు మూడేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత్.. ఆటముగిసేసరికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో యశస్వి జైస్వాల్ (8) త్వరగా ఔటవగా, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ (25 బ్యాటింగ్), వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (30 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంకా విజయానికి భారత్ కు 58 పరుగులు కావాలి. తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన భారత్.. రెండు టెస్టుల సిరీస్ లో 1–0తో ఆధిక్యంలో ఉంది. మ్యాచ్ కు మంగళవారం ఆఖరిరోజు. దాదాపు లంచ్ విరామం లోపలే ఈ మ్యాచ్ ఫలితం తేలే అవకాశం ఉంది. ఇక తొలి ఇన్నింగ్స్ ను భారత్ 5 వికెట్లకు 518 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జైస్వాల్ (175) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మరోవైపు తమ తొలి ఇన్నింగ్స్ లో విండీస్ 248 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో 270 పరుగుల లీడ్ ఇండియాకు దక్కింది.

## కోహ్లీ, రోహిత్‌కు ఆస్ట్రేలియా పర్యటన కీలకం

**మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయం**

టీమిండియా మాజీ కెప్టెన్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవితవ్యం ఆస్ట్రేలియా పర్యటనతో తేలనుందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. ఈ సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చడంతో పాటు ఫామ్, ఫిట్‌నెస్ కొనసాగిస్తే వన్డే ప్రపంచకప్ 2027 వరకు కొనసాగుతారని తెలిపాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్ కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే తమ లక్ష్యమని ఈ ఇద్దరూ ఆటగాళ్లు తెలిపారు. అందుకు సన్నదం కూడా అవుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం పూర్తిగా ఇంటికే పరిమితమైన ఈ ఇద్దరూ సీనియర్ ఆటగాళ్లు.. ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న రవిశాస్త్రి.. రోహిత్, కోహ్లీ భవితవ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ‘వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో ఉన్నందుకే రోహిత్, కోహ్లీ



ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికయ్యారు. అయితే ఫామ్, ఫిట్‌నెస్‌పైనే వారి ప్రపంచకప్ భవితవ్యం ఆధారపడి ఉంది. ఫామ్ కొనసాగిస్తూ ఫిట్‌గా ఉంటేనే రెండేళ్ల తర్వాత జరిగే ప్రపంచకప్‌లో చోటు దక్కుతుంది. వారి భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునే దిశగా ఆస్ట్రేలియాతో సిరీస్ వారిద్దరికీ కీలకం. ఈ సిరీస్‌తో వారికి వారే తమ కెరీర్‌పై ఓ నిర్ణయానికి రావొచ్చు. కుర్రాళ్ల నుంచి పోటీ పెరుగుతుందని ఈ ఇద్దరికీ తెలుసు. జట్టు ప్రణాళికల్లో ఉండాలంటే ఏం చేయాలో వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.’అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.

**ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన భారత వన్డే జట్టు:**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ.

**వన్డే షెడ్యూల్..**

తొలి వన్డే: అక్టోబర్ 19(ఆదివారం),పెర్త్, ఉదయం 9 గంటలకు


రెండో వన్డే: అక్టోబర్ 23(గురువారం), అడిలైడ్, ఉదయం 9 గంటలకు

మూడో వన్డే: అక్టోబర్ 25(శనివారం), సిడ్నీ , ఉదయం 9 గంటలకు

## వ్యూస్ కోసమే హర్షిత్ రాణాపై విమర్శలు

**క్రిష్ శ్రీకాంత్‌పై గౌతమ్ గంభీర్ ఆగ్రహం**

టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్‌పై గౌతమ్ గంభీర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. యూట్యూబ్ వ్యూస్ కోసం యువ క్రికెటర్ అయిన హర్షిత్ రాణాపై విమర్శలు గుప్పిస్తారా? అని మండిపడ్డాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసిన వన్డే, టీ20 జట్లలో హర్షిత్ రాణాకు చోటు దక్కడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. గౌతమ్ గంభీర్‌కు ప్రియ శిష్యుడు కావడంతోనే హర్షిత్ రాణాకు మూడు ఫార్మాట్లలో అవకాశాలు దక్కుతున్నాయని క్రిష్ శ్రీకాంత్‌తో పాటు పలువురు నెటిజన్లు ఆరోపించారు. మూడు ఫార్మాట్లలో ఆడే ప్రతిభ హర్షిత్ రాణాకు లేదని అభిప్రాయపడ్డారు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా హర్షిత్ రాణాపై వచ్చిన విమర్శలను గంభీర్ ముందు ప్రస్తావించగా ఘాటు వ్యాఖ్యలు చేశాడు.’యూట్యూబ్ వ్యూస్ కోసం 23 ఏళ్ల ఆటగాడిని విమర్శించేందుకు సిగ్గుండాలి. ఇలా మాట్లాడటం అన్యాయం. హర్షిత్



రాణా తండ్రి మాజీ చీఫ్ సెలెక్టర్ కాదు. మాజీ క్రికెటర్ కూడా కాదు. చివరకు ఎన్ఆర్ఐ కూడా కాదు. అతను ఎవరి మద్దతు లేకుండా తన సొంత ప్రతిభతో క్రికెట్ ఆడుతున్నాడు. అవకాశం వచ్చినప్పుడల్లా మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ఆటగాళ్లను వ్యక్తిగతంగా లక్ష్యం చేస్తూ మాట్లాడటం సరికాదు. వారి ప్రదర్శన గురించి మాట్లాడండి. ఆటగాళ్ల ప్రదర్శనను పరిశీలించేందుకు సెలెక్టర్లు ఉన్నారు. సోషల్ మీడియా వేదికగా ఓ 23 ఏళ్ల యువకుడిపై ఘాటైన విమర్శలు చేస్తే.. అతని మానసిక స్థితి ఏం కావాలి?భవిష్యత్తులో మీ పిల్లలు క్రికెట్ ఆడి.. వారు వ్యక్తిగత దూషణకు గురైతే ఈ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. అతను 23 ఏళ్ల కుర్రాడు. అతనిది 33 ఏళ్ల వయసు కాదు. హెడ్ కోచ్‌గా నన్ను విమర్శించండి. నేను భరించగలను. కానీ 23 ఏళ్ల కుర్రాడిపై అనవసర విమర్శలు చేయడం భావ్యం కాదు. భారత క్రికెట్ పట్ల నైతిక బాధ్యత ఉండాలి. మీ యూట్యూబ్ ఛానెల్ వ్యూస్ కోసం ఇలాంటి విమర్శలు చేయకూడదు. ఇది హర్షిత్ రాణా విషయంలోనే కాదు.. భవిష్యత్తులో ఏ ఆటగాడిపై కూడా ఇలా వ్యక్తిగత విమర్శలు చేయకూడదు.’అని క్రిష్ శ్రీకాంత్‌ను ఉద్దేశించి గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.



## 23న ఓటిటిలోకి ఓజి మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమ్రింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ప్లిక్స్. ఇప్పడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ప్లిక్స్ లో స్ట్రీమ్రింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమ్రింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.

# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ



టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.



## సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక

ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.




## థమకు పోటీగా వస్తోన్న 'ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్ స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్య ఫేం ఆదిత్య సర్పోత్దర్ దర్శకుడు. సికిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ఫ్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు. ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని గట్టింగా కోరుకుంతుంది రష్మీక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టాస్తారే చూడాలి.



## అన్ని ఉద్యోగాలు వేరు..నటన వేరు

### టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ

ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండడం చాలా ఒత్తిడిగా ఉంటుంది. ఇది మిగతా ఉద్యోగులకు ఉండదు. ఆ ఉద్దేశంతోనే నేను పోలిక చెప్పాను. ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9 నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్స్ అలా చేయలేరు. షూటింగ్ లో విరామ సమయంలో కూడా అందరి కళు నటీనటుల పైనే ఉంటాయి. నవ్వినా, కదులుతున్నా, కూర్చున్నా.. ఏం చేసినా ప్రతిక్షణం పరిశీలిస్తూనే ఉంటారు' అని కాజోల్ తెలిపారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463